
## నూతన వధూవరులను ఆశీర్వధించిన తొలి అక్షరం రిపోర్టర్

- మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కరోబార్లు






**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండలోని మహబూబ్ నాయక్ తండా గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ మాలోతు ఈరమ్మ హరిలాల్ నాయక్ కూతురు స్వప్న దేవి-నరేష్ నాయక్ మహబూబ్ నాయక్ తండా కరోబార్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్,వారి తో పాటుగా గణేష్ హార్డ్వేర్ గడిదాస్ వీరేష్, మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన కారోబార్లు శివరాజు బంజరపల్లి, చిన్న కొర్పోల్ గ్రామం కారోబార్ పిట్టల రాజు కుమార్, పనికర వీరన్న, పత్తిపాక చాగంటి వెంకటయ్య,బొల్లికొండ పాషా,వెంకటాపురం శ్రీను,రెడ్లవాడ బర్ల రాజేంద్రప్రసాద్, చెరువు ముందు తండా కారో బార్ సంతోష్,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ముఖ్య నాయకులు భూక్య సురేష్, భూక్య శేఖర్, మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ( లైవ్ )వరంగల్ జిల్లా అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్పీజీ వినియోగదారులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఏప్రిల్5:** ఎల్పీజీ వినియోగ దారులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు, బంధువు లకు, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

## మాదావపూర్‌లో నూతన బ్రహ్మంగారి, ఆంజనేయస్వామి నూతన ఆలయ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/కురవి ఏప్రిల్ 5:** ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడైన బంటు అంజయ్య గౌడ్ మరియు సీనియర్ నాయకుడు మద్ది వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పాపిరెడ్డి కమిటీ యొక్క అధ్యక్షుడుజక్కుల వెంకటరెడ్డి ఉపాధ్యక్షుడిగా యువ నాయకుడు చిన్న రాంరెడ్డి సహాయ కార్యదర్శిగా నూకల రాజేందర్ యాదవ్ కార్యవర్గ సభ్యులుగా బంగారపు యాదగిరి నూకల భద్రశేఖర్ యాదవ్ కొనగానే పెద్ద వీరన్న యాదవ్ నూకల ఈరన్న యాదవ్ బంటు సురేష్ గ్రామంలో పెద్దలందరూ కలిసి ఈ కమిటీని ఎన్నుకోబడ్డారు అని తెలిపారు ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు

## బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/కాటారం:** మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన మంత్రి,దళిత వర్గాల ఆశ జ్యోతి బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించి,వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, అధ్యక్షులు యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వక్కల బాబు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- సీతారాముల ఆశీస్సులతో సమాజ సేవకోసం...

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి( పి.సైదులు), ఏప్రిల్5:** నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా ప్రజా గళాన్ని తమ కలంతో ప్రజలను చైతన్య పరుస్తున్న వర్కింగ్ మీడియా,ప్రింట్ పాత్రికేయ మిత్రులు,రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- డాక్టర్ టి. జితేందర్ రావు (సీనియర్ జర్నలిస్ట్)
- తనుగుల రేణుక టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు
- రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్5:** బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి అన్నారు. శనివారం షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో లెనిన్ నగర చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన పూజ్య బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి విగ్రహానికి



పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పూజ్య బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు,గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.బాబుజి అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. తరతరాలుగా సామాజిక,ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమాజ అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.బాబు జగ్జీవన్ రామ్ వంటి మహానీయుల ఆశయాల సాధన దిశగా మన ముఖ్యమంత్రి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు.




## తెలుగు రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- టివైజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), ఏప్రిల్5:** సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

## ఘనంగా బాబు జగ్జీవన్ జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

- అడ్వకేట్,ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర బీజేజే ఎస్సీ ఫెడరేషన్ చిత్తరి అనంతయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి( పి.సైదులు), ఏప్రిల్5:** దళితుల ముద్దు బిడ్డ,స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త భారత దేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా సంగరెడ్డి నందు పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ జోహార్లు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిత్తారి అనంతయ్య, కిన్నెర యాదగిరి, బేడ(బుడగ)జంగాల ముఖ్య సలహాదరుచిత్తరి నగేష్,యూవజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం

- రాష్ట్ర టియూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్5:** అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి అన్నారు.రామకృష్ణాపురం సరూర్ నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి పాల్గొని ప్రారంభించారు.డివిజన్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ...మనకు అహింస,శాంతి సిద్ధాంతాలను అలవరచిన మహాత్మ గాంధీ ని స్మరించుకుందాం అని అన్నారు.అందుకే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్... నినాదాలతో ఉద్యమ కార్యాచరణ ఏఐసీసీ అగ్రనాయకత్వం రూపొందించిందనీ అన్నారు.30 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5,97,608,గ్రామాల్లో, 7,933 పట్టణాల్లో నివసిస్తూ భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతదేశ నిర్మాణానికి కోటానుకోట్ల సంఖ్యలో దృఢ నిశ్చయంతో జీవితాలను కొనసాగిస్తున్న భారతీయులను ఏకం చేయడానికి పూనుకుందనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం తీసుకున్న, ఈ నిర్ణయం ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లాలో ప్రతి గ్రామంలో,పట్టణంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని ఆయన తెలిపారు.



